
శ్రీమతే నారాయణాయ నమః
జై శ్రీమన్నారాయణ!
శ్రీమతే రామానుజాయ నమః
శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి
70వ తిరునక్షత్ర మహోత్సవాలు
యతీంద్ర సప్తతి
08-11-2026 నుండి 12-11-2026 వరకు
70
వేదిక: జీవా ఆశ్రమం శ్రీరామనగరం, సమతామూర్తి స్ఫూర్తి కేంద్రం, ముచ్చింతల్, శంషాబాద్, హైదరాబాద్

శ్రీమతే నారాయణాయ నమ:

జై శ్రీమన్నారాయణ!

శ్రీమతే రామానుజాయ నమ:

|| కాశ్యపాన్వయ సంజాతం నారాయణ పదాశ్రితం !
శ్రీమన్నారాయణం వందే యతీశ్వర శ్రియాజుషమ్ !! ||

## ప్రియ భగవద్బంధువులారా!

భగవంతుని సృష్టి చాల విచిత్రమైనది. మనం చేసిన ప్రాచీన కర్మలకు తగినట్లు ఏ జన్మ శరీరాలు వస్తాయో మనకు తెలియదు. ఏ జన్మ అయినా కర్మానుభవం కోసమే. అయితే 84లక్షల జీవరాశిలో మానవజన్మ దుర్లభం అంటారు. కర్మబంధాలు తొలగించుకొని మనం ఆనందమనే మోక్షాన్ని పొందడానికి భగవంతుడు శాస్త్రాన్ని కూడా ఇచ్చాడు.కానీ మనం మరింత బంధంలో పడుతున్నాము. కారణం తత్త్వాన్ని మరిపించే ప్రకృతి అందాలు మనని మోహపరుస్తూ ఇంకాస్త ఉచ్చులు బిగిసేలా చేస్తున్నాయి. జనన మరణాల చక్రంలో పడి మరింత దు:ఖంలో మునిగిన మనను ఉద్ధరించడానికి సాక్షాత్తు భగవంతుడే "ఆచార్యుని" గా అవతరిస్తాడని శాస్త్రం చెపుతోంది.

ఒక శిల్పి రాతిలోని వ్యర్థాన్ని తొలగించి అందమైన శిల్పాన్ని చేసినట్లు ఆశ్రితుల దోషాలు తొలగించి, మన మనస్సు భక్తిమయంగా చేస్తారు గురువు. ఒకనాడు నా చిన్నారి బొజ్జ అనుకున్నవాడు, తనతోటి వారి గురించే కాక " మాధవ సేవగా సకల ప్రాణుల సేవ" అంటూ జాతికి ఆదర్శంగా నిలచేలా మనని తయారుచేసే గురువుకు ఏమిచ్చి ఋణం తీర్చుకోగలం.

ఆ మూర్తీభవించిన గురుతేజము ముద్దకట్టి శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్నజీయర్ స్వామివారి గా ఆర్త జనులను ఉద్ధరించుటకు అర్తమూరులో ప్రభవించి 2026, నవంబర్ 8వ తేదీ దీపావళికి 7వ పదిలో ప్రవేశిస్తోంది. యావత్ ప్రపంచమును తమ దివ్యచరణ సంస్పర్శతో పునీతం చేసిన ఆచార్యుల తిరునక్షత్రమును ఈసారి " యతీన్ద్ర సప్తతి " గా జరుపుకుందాం! రండి!

## విశేష కార్యక్రమాలు

| | | |
|---|---|---|
| 8-11-2026 | ఉ॥ 10.30 గం॥లకు | తీర్థగోష్ఠి |
| | తీర్థగోష్ఠి అనంతరం | 36వ "జీయర్ పురస్కార" ప్రదానోత్సవము, పాదపూజ, ఆలయ మర్యాదలు |
| 9-11-2026 | ఉ॥ 5.00 గం॥ల నుండి | శ్రీమత్ సుందరకాండ పారాయణము |
| | ఉ॥ 10.00 గం॥ల నుండి | జీయర్ అనుబంధ సంస్థల నివేదిక, ఉభయదారులకు ఆచార్యులచే మంగళాశాసనము |
| | సా॥ 5.30 గం॥ల నుండి | శ్రీవిష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణము, ఆచార్య వైభవము |
| 10-11-2026 | ఉ॥ 8.30 గం॥లకు | తీర్థగోష్ఠి |
| | ఉ॥ 10.00 గం॥ల నుండి | పండిత ఉపన్యాసములు |
| | సా॥ 4.30 గం॥ల నుండి | మంగళ తరంగిణి - 2026 |
| | | విశ్వశాంతికై నారసింహుని ప్రార్థన (దీపాలతో హారతి) |
| 11-11-2026 | ఉ॥ 8.30 గం॥లకు | తీర్థగోష్ఠి |
| | ఉ॥ 10.00 గం॥ల నుండి | సమతా పురస్కారము (దేశ సేవలో తరించిన వివిధ రంగాలలోని 70మంది త్యాగధనులకు సత్కారం) |
| | మ॥ 12.00 గం॥లకు | మాతృసవనము ( 70మంది ఆచార్యసేవలో నిమగ్నమైన మాతృమూర్తులకు సత్కారం) |
| | సా॥ 5.30 గం॥ల నుండి | శ్రీకోదండ రామునికి 33వ ఏకోత్తర సహస్ర కలశాభిషేకమునకు అంకురారోపణ |
| 12-11-2026 | ఉ॥ 6.00 గం॥ల నుండి | ఏకోత్తర సహస్ర కలశాభిషేక మహోత్సవము |

శ్రీమతే నారాయణాయ నమః | జై శ్రీమన్నారాయణ! | శ్రీమతే రామానుజాయ నమః

## 36వ జీయర్ పురస్కార గ్రహీత



పురస్కార గ్రహీత - ఉ.వే.ప్ర. శ్రీమాన్ గుడిమెళ్ళ మురళీ కృష్ణమాచార్యులు (ద్వివేది)
ధర్మపత్ని శ్రీమతి నీలాదేవి

జననము - 8-5-1967 మచిలీపట్నం

జననీ,జనకులు - శ్రీమతి లక్ష్మీ నరసమ్మ, ఉ.వే.ప్ర. శ్రీమాన్ వెంకట నరసింహాచార్యులు గారు

గురువులు - 1) తండ్రి గారి వద్ద - కృష్ణ యజుర్వేదం (పదాంతము) (శ్రీవాసుదాసాశ్రమము-నడిగడ్డపాలెం)
2) బ్ర॥ వే॥ వడ్లమాని వేంకటేశ్వరావధాని గారు - అథర్వ వేదం,(సింహాచల క్షేత్రం)
3) ఉ.వే.ప్ర. శ్రీమాన్ కె.ఐ. శ్రీ తిరువేంగడ రామానుజాచార్యులవారు - (బాపట్ల) శ్రీభాష్యం, భగవద్విషయం,గీతా భాష్యం.
4) శ్రీమాన్ కోడూరు వెంకటాచార్యులు గారు - సంస్కృత సాహిత్యం ('విద్యాభూషణ' వరకు)
5) సంప్రదాయ ప్రకరణ గ్రంథములు, నాలాయిర దివ్యప్రబంధము, సంస్కృతం (ఎమ్.ఎ).

బిరుదములు - ఆమ్నాయ విద్వన్మణి, వేదజ్యోతి, ఉభయ వేదాంత పారీణ ఆగమ ద్యుమణి, వేదాచార్య , వేద కోవిద, వేద ఆగమాచార్య ఇత్యాది.

పురస్కారములు - ఉత్తమ వేద విద్వాన్ పురస్కారం, భద్ర భారతి సాహిత్య పురస్కారం, ఇత్యాది వివిధ పీఠముల వారిచే సమ్మానములు.

ప్రస్తుతం - భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామివారి దేవస్థానంలో అథర్వవేద పండితునిగా ఉంటూ
శ్రీ స్వామివారి కైంకర్యములను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు.

## 37 జీయర్ పురస్కార గ్రహీత



పురస్కార గ్రహీత - శ్రీ ఎస్. మకరభూషణం అయ్యంగార్

తండ్రి పేరు - శ్రీ ఎ. నారాయణ అయ్యంగార్

పుట్టిన తేది - 24-05-1950 తమిళనాడు

గురువు గారు - శ్రీ టి. రాజగోపాల అయ్యంగార్ అప్పల్

వేదశాఖ - జైమినీ సామవేదం,తవల్కార శాఖ

అధ్యయనం చేసిన విభాగాలు - రహస్యాంతం, ధారణ, లక్షణం ఇప్పటి వరకు వీరి వద్ద - 50 మందికి పైగా విద్యార్థులు వేదాన్ని అధ్యయనం చేశారు

పురస్కారాలు మరియు గౌరవ సత్కారాలు - వైదిక చూడామణి, వేద రత్నాకర, దత్తపీఠ ఆస్థాన విద్వాన్, జైమినీ శాఖా భూషణం, ద్రోణాచార్య,
ఆమ్నాయ విద్వన్ మణి, ఆమ్నాయ వాచస్పతి ఇత్యాది.

## 3వ విద్వన్మణి పురస్కార గ్రహీత



పురస్కార గ్రహీత - శ్రీమాన్ ఆచార్య కందాళ వేంకట రామకృష్ణమాచార్యులు

ధర్మపత్ని - సామ్రాజ్య లక్ష్మీ

పుట్టిన తేది - 11-05-1947 , కైకలూరు (ఆంధ్రప్రదేశ్) ప్రస్తుతం తిరుపతి.

తల్లిదండ్రులు - యతిరాజవల్లీ - వీరరాఘవాచార్యులు

గురుపరంపర - సంప్రదాయ గ్రంథాలు - శ్రీవేంకట నృసింహార్యస్వామి (పితామహులు)

సాహిత్య గ్రంథాలు - నరసింహాచార్యులు (పెద్దన్న గారు)

వేదాంతము - ఎస్.ఎస్. రామానుజ తాతాచార్య స్వామి

వ్యాకరణము - బహ్మశ్రీ లంక నరసింహశాస్త్రి పాదులు

తర్కం - గోడా సుబ్రహ్మణ్య శాస్త్రిపాదులు

పూర్వ మీమాంస - రామచంద్రుల కోటేశ్వర శర్మపాదులు

కీలక బాధ్యతలు - రాజస్థాన్‌లోని జైపూర్‌లో ఉన్న జగద్గురు రామానందాచార్య సంస్కృత విశ్వవిద్యాలయంలోఉపకులపతిగా సేవలందించారు.
ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో ఉన్న నేషనల్ సంస్కృత్ యూనివర్సిటీ వ్యాకరణ విభాగ అధిపతిగా, ఆచార్యులుగా,
రిజిస్ట్రార్‌గా 40 సం॥లు పైగా పనిచేశారు. వీరి మార్గనిర్దేశనమున 50 మందికి పైగా విద్యావారధి (Ph.D) డిగ్రీని పొందారు.
వీరు చాలా మందిని వ్యాకరణ శాస్త్ర నిష్ణాతులుగా తయారు చేశారు అనేక విశ్వవిద్యాలయములకు మార్గదర్శకునిగా అనేక
కమిటీలలో వ్యవహరించారు.

బిరుదులు - మహా మహోపాధ్యాయ, రాష్ట్రపతి పురస్కారం, అవధూత దత్తపీఠ పురస్కారం, చంద్రశేఖరేంద్ర సరస్వతి పురస్కారం,
కవిరత్న పురస్కారం, వ్యాకరణ శాస్త్ర విశారద, శాస్త్ర విద్వన్మణి, కాళిదాస సంస్కృత జీవన ప్రతి రాష్ట్రీయ పురస్కారము ఇత్యాది.

శ్రీమతే నారాయణాయ నమః

**జై శ్రీమన్నారాయణ!**

శ్రీమతే రామానుజాయ నమః

## ఇంతవరకు జీయర్ పురస్కార గ్రహీతలైన విద్వాంసులు

| | | |
|---|---|---|
| 1. | బ్రహ్మశ్రీ రేమెళ్ళ సూర్య ప్రకాశ శాస్త్రి - రాజమహేంద్రి | 1994 |
| 2. | శ్రీ ఉ.వే.ప్ర. అగ్నిహోత్రం రామానుజ తాతాచార్య స్వామి - కుంభకోణం | 1995 |
| 3. | శ్రీ ఉ.వే.ప్ర. నావల్పాక్కం దేవనాథ తాతాచార్య స్వామి - చెన్నై | 1996 |
| 4. | బ్రహ్మశ్రీ సన్నిధానం లక్ష్మీ నారాయణమూర్తి అవధాని -ద్వారకా తిరుమల | 1997 |
| 5. | బ్రహ్మశ్రీ శ్రీరామచంద్ర త్రయంబకజోషి - నాసిక్ | 2000 |
| 6. | శ్రీ ఉ.వే.ప్ర. ఏ.యన్. వేంకటనాథన్ స్వామి -మైసూర్ | 2001 |
| 7. | బ్రహ్మశ్రీ శ్రీరామ మూర్తి అవధాని -తిరుపతి | 2002 |
| 8. | శ్రీ ఉ.వే.ప్ర. కృష్ణ రామానుజ తాతాచార్య స్వామి -మైసూర్ | 2003 |
| 9. | బ్రహ్మశ్రీ కే.చంద్రశేఖర ఘనపాఠి - తిరుపతి | 2004 |
| 10. | బ్రహ్మశ్రీ గుళ్ళపల్లి ఆంజనేయ ఘనపాఠి - ఇరగవరం | 2005 |
| 11. | బ్రహ్మశ్రీ తంగిరాల బాలగంగాధర శర్మ ఘనపాఠి - కపిలేశ్వరపురం | 2006 |
| 12. | బ్రహ్మశ్రీ దెందుకూరి అగ్నిహోత్ర ఘనపాఠి - విజయవాడ | 2007 |
| 13. | బ్రహ్మశ్రీ విష్ణుభట్ల సుబ్రహ్మణ్య శాస్త్రి ఘనపాఠి - సికింద్రాబాద్ | 2008 |
| 14. | బ్రహ్మశ్రీ గుళ్ళపల్లి వేంకట నారాయణ ఘనపాఠి - విజయవాడ | 2009 |
| 15. | బ్రహ్మశ్రీ పరమేశ్వర దీక్షతర్ - చిదంబరం | 2011 |
| 16. | బ్రహ్మశ్రీ విశ్వనాథ గోపాలకృష్ణ శాస్త్రి - రాజమహేంద్రి | 2012 |
| 17. | బ్రహ్మశ్రీ డా॥ ఆర్.కృష్ణమూర్తి శాస్త్రి - చెన్నై | 2013 |
| 18. | శ్రీమాన్ డా॥ పి.రామానుజన్ స్వామి - బెంగుళూరు | 2014 |
| 19. | శ్రీమాన్ ఉ.వే. కొడిచర్ల పాండురంగాచార్య స్వామి - హైదరాబాద్ | 2014 |
| 20. | ఋగ్వేదరత్నం ఉ.వే. శ్రీమాన్ కొ.కాలమేఘ అయ్యంగార్ స్వామి - -తిరుమోగూర్ | 2014 |
| 21. | బ్రహ్మశ్రీ ఆర్. వేంకటరామన్ - హైదరాబాద్ | 2015 |
| 22. | శ్రీ ఉ.వే.ప్ర. సందుగుల రాఘవాచార్య సలక్షణ ఘనపాఠి - హైదరాబాద్ | 2015 |
| 23. | బ్రహ్మశ్రీ యస్. గురునాథ ఘనపాఠి - చెన్నై | 2016 |
| 24. | బ్రహ్మశ్రీ విజయ రాఘవశాస్త్రి ఘనపాఠి - తమిళనాడు | 2017 |
| 25. | బ్రహ్మశ్రీ గుళ్ళపల్లి సీతారామచంద్రమూర్తి ఘనపాఠి - రాజమహేంద్రి | 2018 |
| 26. | బ్రహ్మశ్రీ మద్దులపల్లి సూర్యనారాయణ ఘనపాఠి - తిరుపతి | 2019 |
| 27. | శ్రీమాన్ ఉ.వే.ప్ర. కరి పురుషోత్తమాచార్యులు ఘనపాఠి - తిరుపతి | 2019 |
| 28. | బ్రహ్మశ్రీ మాడుగుల మాణిక్య సోమయాజులు - సిద్ధిపేట | 2020 |
| 29. | బ్రహ్మశ్రీ చింతపల్లి ఆంజనేయ ఘనపాఠి - విజయవాడ | 2020 |
| 30. | బ్రహ్మశ్రీ గోపాల ప్రసాద శర్మ - వారణాసి | 2021 |
| 31. | శ్రీమాన్ శ్రీ ఉ.వే. ఒరగడం విళాంజ లక్ష్మీనరసింహన్ - చెన్నై | 2022 |
| 32. | శ్రీమాన్ మోడేకుర్తి సంతోష్ కుమారాచార్యులు సలక్షణ ఘనపాఠి -విజయనగరం | 2023 |
| 33. | శ్రీమాన్ రావూరి లీలాశుక మనోజ్ సలక్షణ ఘనపాఠి - మంగళగిరి | 2023 |
| 34. | శ్రీమాన్ ఖగేంద్రాచార్య సువేది - నేపాల్ | 2024 |
| | విద్వన్మణి సత్కార గ్రహీత శ్రీమాన్ బేతవోలు రామబ్రహ్మం - నల్లజర్ల (ఆం.ప్ర.) | 2024 |
| 35. | ఉత్పల సత్యనారాయణాచార్యులు (ద్వివేది) తెనాలి, గుంటూరు జిల్లా | 2025 |
| | విద్వన్మణి సత్కార గ్రహీత శ్రీమాన్ పెన్న మధుసూదన్ నార్కట్పల్లి, నల్లగొండ జిల్లా | 2025 |

12-11-2026 ఉ॥ 8.00 గం॥ల నుండి

శ్రీ స్వామివారి ఆరాధ్యదైవమైన శ్రీ కోదండ రామచంద్రునికి

# 33వ సహస్ర కలశాభిషేక పండుగ



వేదిక: జీవా ఆశ్రమం శ్రీరామనగరం, సమతామూర్తి స్ఫూర్తి కేంద్రం, ముచ్చింతల్, శంషాబాద్, హైదరాబాద్

వివరములకు : 7901422022, 7382046888

chinnajeeyar.org | statueofequality.org